నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

మంగళవారం 3 అక్టోబర్ 2023 | TUESDAY, OCTOBER 3, 2023 | HYDERABAD | పేజీలు PAGES : 16




రూ.700 కోట్లతో మలక్‌పేటలో 10.35 ఎకరాల్లో నిర్మించనున్న 21 అంతస్తుల ఐటీ టవర్ నమూనాను తిలకిస్తున్న మంత్రి కేటీఆర్, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ

## పాత నగరానికి ఐటీ ఆభరణం

### మలక్‌పేటలో 21 అంతస్తుల ఐటీ టవర్

నగరం నలుదిక్కులా ఐటీ విస్తరణ

ఐటీ టవర్ నుంచి మూసారాంబాగ్ మెట్రోస్టేషన్‌ను కలుపుతూ స్కైవాక్ నిర్మాణం

12



## 486 మంది దళితుల్లో వెలుగులు

సిల్ట్ కార్టింగ్ వాహనాలతో ఉపాధి

ఒక్కో వాహనంపై రూ.90వేలకు పైగా ఆదాయం

దళిత బంధులో సిల్ట్ కార్టింగ్ వాహనాల అందజేత

3

## పీజేఆర్ వారసులకు రేవంత్ రెడ్డి చెక్

అన్నా, చెల్లెకు వ్యతిరేకంగా టీపీసీసీ అధ్యక్షుడి పావులు

జూబ్లీహిల్స్‌లో విష్ణుకు వ్యతిరేకంగా రేసులోకి అజారుద్దీన్

ఖైరతాబాద్‌లోనూ రోహిణ్‌రెడ్డికే అనుకూల సర్వేకు రేవంత్ కుట్రలు

9

« సొంతింటి సంబురం »



రాజేంద్రనగర్ బైరాగి గూడలో మహిళకు డబుల్ బెడ్ రూం ఇండ్ల పట్టాను అందజేస్తున్న మేయర్ విజయలక్ష్మి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

### మూడో విడతలో 19020 మందికి డబుల్ ఇండ్లు

పైసా ఖర్చు లేకుండా.. పారదర్శకంగా కేటాయింపు

అట్టహాసంగా పట్టాల పంపిణీ కార్యక్రమం

బీఆర్ఎస్ సర్కార్‌తోనే పేదల జీవితాల్లో వెలుగులు

డబుల్ ఇండ్ల పంపిణీలో పాల్గొన్న మంత్రులు, డిప్యూటీ స్పీకర్, నగర మేయర్

సెంటర్ స్ప్రెడ్

నిరుపేదలకు ఆత్మగౌరవ గృహం

# కండ్ల ముందే కలల సౌధం



నగరంలో సొంతిల్లు.. ఇన్నాళ్లూ పేదలకు కలగానే మిగిలిపోయింది. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కలల సౌధం కండ్ల ముందే సాక్షాత్కారించింది. పైసా ఖర్చు లేకుండా... పారదర్శకంగా డబుల్ ఇండ్ల కేటాయింపు జరుగగా, సోమవారం అట్టహాసంగా మూడో విడత డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ జరిగింది. మంత్రులు మల్లారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి, మహమూద్ అలీ, డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్సీలు, స్థానిక ఎమ్మెల్యేలు పాల్గొని మొత్తం 19020 లబ్ధిదారులకు ఇండ్ల పత్రాలను అందజేశారు. తొమ్మిది నియోజకవర్గాల పరిధిలో జరిగిన పంపిణీ కార్యక్రమాల్లో లబ్ధిదారులు సీఎం కేసీఆర్‌కు శతకోటి వందనాలు అంటూ కొనియాడారు. పేదలకు బాసటగా నిలిచే బీఆర్ఎస్ సర్కారును మళ్లీ గెలిపించుకుంటామని ముక్తకంఠంతో పేర్కొన్నారు.

- సిటీబ్యూరో, అక్టోబర్ 2 (నమస్తే తెలంగాణ)

### శతకోటి వందనాలు



మాది అంబర్‌పేట నియోజకవర్గంలోని గోల్నాక. పక్షపాతంతో ఉన్న తండ్రి, కొడుకుతో బతుకుతున్నా. నాకు ఒంటరి మహిళ కింద ఆసరా పింఛన్ వస్తున్నది. 30 ఏండ్లుగా అద్దె ఇండ్లలో ఉంటున్నాం. ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూం ఇస్తుందని తెలుసుకొని, తహసీల్దార్ ఆఫీస్‌లో దరఖాస్తు చేసుకున్నాం. మాకు డబుల్‌బెడ్‌రూం ఇల్లు వచ్చిందని ఫోన్ రాగానే చెప్పలేని ఆనందంగా అన్పించింది. ప్రతి ఒక్కరికి సొంతింటి కల ఉంటుంది. అది సీఎం కేసీఆర్ సార్‌తో నిజమైంది. ఆయనకు శతకోటి వందనాలు. - చంద్రిక, గొల్నాక, అంబర్‌పేట నియోజకవర్గం

### మళ్లీ గెలిపిస్తాం..



20 ఏండ్ల నుంచి అద్దె చెల్లించి.. చెల్లించి.. విసిగిపోయాం. ఈ సమయంలో మాకు డబుల్ బెడ్ రూంను సీఎం కేసీఆర్ సార్ ఇచ్చిండు. ఇప్పటి వరకు ఇలాంటి ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని చూడలేదు. తెలంగాణ వచ్చినంక పేద ప్రజలకు మేలు చేస్తుండు. డబుల్‌బెడ్ రూం ఇల్లు కోసం మేం ఎవరికి దగ్గరికీ పోలేదు. ఎవరికీ డబ్బులు ఇవ్వలేదు. నిజమైన పేదలకు మేలు జరగడం మేం ఇప్పటి వరకు చూడలేదు. సీఎం కేసీఆర్‌ను మళ్లీ గెలిపించుకొని మా కృతజ్ఞత తెలుపుతాం.

- షాహనాజ్‌బేగం, మల్కాజ్‌గిరి నియోజకవర్గం

# గ్రేటర్ కాంగ్రెస్ కొంప కొల్లేరు

### ప్యారాచూట్ నేతలతో హస్తం అస్తవ్యస్తం

మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు నందికంటి రాజీనామా

అదే బాటలో మరిన్ని మూకుమ్మడి రాజీనామాలు

పలు నియోజకవర్గాల్లోనూ ప్యారాచూట్ గ్రహణం

10

గ్రేటర్ కాంగ్రెస్‌కు అనేక నియోజకవర్గాల్లో సరైన అభ్యర్థులే కనిపించకపోగా.. ఉన్న కొద్దిపాటి స్థానాల్లోనూ ప్యారాచూట్ నేతలు హస్తం పార్టీ కొంప ముంచుతున్నారు. ఇందులో భాగంగా మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్‌లోకి ప్యారాచూట్ నేత మైనంపల్లి హన్మంతరావు కాలుమోపింది మొదలు... పార్టీలో ప్రకంపనలు మొదలయ్యాయి. ఏకంగా మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ పార్టీకి రాజీనామా చేయగా.. మరికొన్ని గంటల్లో మూకుమ్మడి రాజీనామాలకు కీలక నేతలు సిద్ధమవుతున్నారు. అయితే ప్యారాచూట్ నేతలు రావడం వెనక ప్రధానంగా 'సీటుకు నోటు' వ్యవహారం ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

- సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, అక్టోబర్ 2 (నమస్తే తెలంగాణ)



కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్న మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్